ఎత్రీశీవి:ఫ్ట్రజూం://ఎవఎ.ఎఫ్టఫ్యఙూజూ.ఎశీఎ/93ట76ట్బు-టఎ50-4593-8246-1ఎ4ఎ71ఎ8ఎఎ65

# సిద్ధిపేట పవర్

ప్రతి క్షణం ప్రజల పక్షం

తెలుగు దినపత్రిక

సిద్దిపేట పవర్ తెలుగు దినపత్రిక లో పని చేయుటకు విలేకర్లు కావలెను ఎటువంటి టార్గెట్స్ లేవు. మరిన్ని వివరాలకు సంప్రదించండి

మంగళవారం 18-02-2025 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు | సంపుటి 01 | సంచిక 31 | వెల : 06 రూ

# వందేళ్ల ముందుచూపు...

## పుస్తకావిష్కరణ






తెలంగాణ తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారు దశాబ్ద కాలం పాటు కృషితో అందించిన ప్రగతి పాలనలో, రాష్ట్ర పునర్నిర్మాణంలో నీళ్లు, నిధులు, నియామకాలకు సంబంధించి బలమైన పునాదులు వేయగలిగారన్న ఆర్బీఐ నివేదిక గణాంకాలతో, జూలూరు గౌరీశంకర్ సంపాదకత్వంలో వెలువరించిన "వందేళ్ల ముందుచూపు" పుస్తకాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారు ఆవిష్కరించారు. సోమవారం నాడు ఎర్రవల్లి నివాసంలో, కేసీఆర్ గారి పుట్టినరోజు సందర్భంగా, ఈ పుస్తకాన్ని గౌరీశంకర్ కేసీఆర్ గారికి అందజేశారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, ఎమ్మెల్సీలు దేశపతి శ్రీనివాస్, తక్కెళ్లపల్లి రవీందర్ రావు, మాజీ హోంమంత్రి మహ్మద్ అలీ, వి. ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లై ఓవర్ వద్దు పాత రోడ్డే కావాలి..

**- రంగదాంపల్లి గ్రామస్తులు ఆందోళన..**



సిద్ధిపేట పవర్ దినపత్రిక: ఎల్కతుర్తి నుండీ రామయంపేట వరకు నిర్మించే హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా రంగదాంపల్లి నుండి బ్లాక్ ఆఫీస్ వరకు ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తే రంగదాంపల్లి గ్రామ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. సోమవారం స్థానిక రంగాదం పల్లి చౌరస్తా అమరవీరుల స్తూపం వద్ద టెంటు వేసుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ సిద్దిపేట పట్టణంలోని మూడో వార్డు రంగదాంపల్లి లోని జాతీయ రహదారిపై బిడ్జి నిర్మాణం చేపట్టవద్దని , ఫ్లై ఓవర్ వద్దు పాత రోడ్ కావాలంటూ నినాదాలు చేశారు. ఇప్పటికే రైల్వే లైన్ లో కాళేశ్వరం ప్రాజెక్టులో తమ భూములు కోల్పోయామని ఇప్పుడు బ్రిడ్జి నిర్మాణం చేస్తే చిరు వ్యాపారస్తులు తమ ఉపాధి కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జి రూట్ మార్చి హైదారాబాద్-కరీంనగర్ రాజీవ్ రహదారి పై ఫ్లైఓవర్ నిర్మించి ప్రమాదాల అరికట్టాలన్నారు. రంగదాంపల్లి అమరుల చౌరస్తా జాతీయ రహదారి పై నిత్యం వేలాది వాహనాల రాకపోకలు నడుస్తాయని ఈ క్రమంలోనే అమరవీరుల చౌరస్తా వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని హైదారాబాద్- కరీంనగర్ జాతీయ రహదారిపై బ్రిడ్జి నిర్మించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క బీజేపీకే ఉంది!!

**- కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్**






సిద్ధిపేట పవర్ దినపత్రిక: ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నేడు మధ్యాహ్నం కరీంనగర్ లో కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉపాధ్యాయ,పట్టభద్రుల నియోజకవర్గం బిజెపి మండల అధ్యక్షులతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. నూతనంగా నియమితులైన మండల అధ్యక్షులకు తొలిసారి ఎదురవుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో దమ్ము చూపించాలని, నిరుద్యోగులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రజల పక్షాన నిరంతరం కొట్లాడి, జైలుకు వెళ్ళింది బిజెపి కార్యకర్తలమే అని, కాబట్టి ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు ఒక్క బీజేపీకే ఉందని, మేధావులంతా ఒక్కసారి ఆలోచించి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి, ఇతరులకు గుణపాఠం చెప్పాలన్నారు.

# ప్రజలకు జవాబుదారిగా ఉండాలి







సిద్ధిపేట పవర్ దినపత్రిక: ట్రాఫిక్ విధిని నిర్వహించినప్పుడు మనం ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్ అన్నారు. సోమవారం సిద్దిపేట పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి ట్రాఫిక్ విధుల గురించి, క్రమశిక్షణ గురించి ఏసిపి దశ నిర్దేశం చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు మనలను గమనిస్తూ ఉంటారని, విధులు నిర్వహించినప్పుడు నీటుగా యూనిఫాం ధరించి క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించాడు. రోడ్డుకు అడ్డదిడ్డంగా పార్కు చేసే వాహనదారులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని సూచించాడు. ముఖ్యంగా సిద్దిపేట ఓల్డ్ బస్టాండ్ నుంచి విక్టరీ టాకీస్ వరకు వాహనాలు రోడ్డుపై పార్కు చేయకుండా మొబైల్ వాహనంపై తిరుగుతూ పబ్లిక్ అడ్రెస్సింగ్ సిస్టం ద్వారా హెచ్చరికలు చేయాలని తెలిపారు.

# అట్టహాసంగా అధినేత జన్మదినం..







సిద్ధిపేట పవర్ దినపత్రిక: సిద్దిపేట పట్టణ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రధాత, రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి, తెలంగాణ తెచ్చిన నేత బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ గారి జన్మదినోత్సవం సందర్భంగా సిద్దిపేట పట్టణం లో ఘనంగా నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ నిండు నూరేళ్ళు వర్ధిల్లాలని సిద్దిపేట వెంకటేశ్వర స్వామి దేవాలయం లో పూజలు నిర్వహించారు, సిద్దిపేట చర్చ్, మసీద్ లలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఆసుపత్రి లో రోగులకు పండ్ల పంపిణి కార్యక్రమం చేశారు.. తెలంగాణ తెచ్చిన నాయకుడు కారణజన్ముడు కెసిఆర్ అని.. తెలంగాణ ప్రజల బాపు కెసిఆర్ అని వారన్నారు.. కెసిఆర్ గారు నిండు నూరేళ్లు వర్ధిల్లాలని, వచ్చే ప్రభుత్వం కెసిఆర్ గారిదే... అన్ని వర్గాలకు న్యాయం చేసిన ఏకైక సీఎం కెసిఆర్ గారన్నారు.. ఈ కార్యక్రమం లో పార్టీ శ్రేణులు, కౌన్సిలర్స్ యువజన విద్యార్థి నాయకులు మహిళ నేతలు పాల్గొన్నారు..

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కేసీఆర్, శోభమ్మ దంపతులు




సిద్ధిపేట పవర్ దినపత్రిక: నమస్తే తెలంగాణ ఎడిటర్ తిగుళ్ళ కృష్ణమూర్తి కుమారుని వివాహం సందర్భంగా సోమవారం నాడు ఎర్రవెల్లి సమీపంలోని స్థానిక ఫంక్షన్ హాల్‌లో జరిగిన సత్యనారాయణ వ్రతం కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హాజరయ్యారు. నూతన వధూవరులను కేసీఆర్, శోభమ్మ దంపతులు ఆశీర్వదించారు. సాంప్రదాయ పద్ధతిలో పూలు, పండ్లు అందించి, పట్టువస్త్రాలను బహుకరించారు. కాగా, పురోహితులు కేసీఆర్ దంపతులకు పరస్పరం దండలు మార్పిచ్చి, వారి దాంపత్య జీవితం పదికాలాల పాటు శోభిల్లాలని వేద మంత్రాలతో ఆశీర్వదించారు. కేసీఆర్ గారి పుట్టినరోజును పురస్కరించుకుని, వేద పండితులు "శతమానం భవతి" అంటూ ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా తిగుళ్ళ కృష్ణమూర్తి దంపతులు ఇచ్చిన ఆతిథ్యాన్ని కేసీఆర్ దంపతులు స్వీకరించారు. వారి కుటుంబ సభ్యుల విన్నపం మేరకు వారితో కలిసి ఫోటోలు దిగారు. తమ ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన కేసీఆర్‌కు తిగుళ్ళ దంపతులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి, పార్టీ నాయకులు వంశిధర్ రావు, తదితర స్థానిక నేతలు, సీఎం మాజీ సీపీఆర్వో వనం జ్వాలా నరసింహారావు, సీనియర్ జర్నలిస్టు రామచంద్ర మూర్తి, మల్లేపల్లి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

- రంగదాంపల్లి ఎంపీపీఎస్ పాఠశాల లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



సిద్దిపేట పవర్ దినపత్రిక: విద్యార్థులు ఉపాధ్యాయులు గా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఉన్నత విలువలు క్రమశిక్షణ విలువలు పాఠశాలలోనే పిల్లలు అలవర్చుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు పరమేశ్వరి తెలిపారు. సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం లోని రంగదాంపల్లి ఎంపీపీ ఎస్ పాఠశాల లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వపరిపాలన దినోత్సవం అనేది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారడం వలన ఉపాధ్యాయ వృత్తి యొక్క గొప్పతనం తెలుస్తుందని అలా సమాజంలో బాధ్యతాయుతంగా ఉన్నతస్థానంలో స్థిరపడతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, పద్మ, కనకరాజ్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ పెద్దమ్మ తల్లి ఉత్సవాలు

- పెద్దమ్మ తల్లి దయతో అన్నింటా శుభం చేకూరాలి.
- అమ్మ దయతో కాళేశ్వరం జలాలు..




సిద్ధిపేట పవర్ దినపత్రిక: నారాయణ రావు పేట మండలం శేఖర్ రావు పేట గ్రామం లో జరుగుతున్న శ్రీ పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతు పెద్దమ్మ తల్లి దయతో కాళేశ్వరం నీళ్ల తో ప్రాంతం పచ్చగా మారిందన్నారు.. అమ్మ ఆశీస్సులతో అన్నింటా శుభం జరగాలని కోరుకున్నారు.. పెద్ద ఎత్తున బోనాలతో స్వాగతం పలికిన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయం లో ప్రత్యేక పూజలు చేశారు..

# జిల్లా బిఆర్ఎస్ ఆర్తి కార్యాలయంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి 71 వ జన్మదిన వేడుకలు మెదక్ బిఅర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి, కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, బిఅర్ఎస్ పార్టీ శ్రేణుల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మాజీ సీఎం కేసీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం పార్టీ శ్రేణులు ఒకరికొకరు కేకు తినిపించుకున్నారు. 71 వ జన్మదిన పురస్కరించుకొని మాజీ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ పిలుపుమేరకు వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి కేసీఆర్ మాట్లాడుతూ కెసిఆర్ గారు ఆయురారోగ్యాలతో 100 సంవత్సరాలు జీవించాలని పునర్ వైభవంతో ఉండాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నామని తెలిపారు... అధికారం కోల్పోయిన కేసీఆర్ను మళ్ళీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సమయతమవుతున్నారని పేర్కొన్నారు..తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టీ రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచిన ఘనత కేసిఆర్ కు దక్కుతుందన్నారు. పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం



అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి కృష్ణారెడ్డి,తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్, జయరాజ్,విశ్వం,పట్టణ పార్టీ కో కన్వీనర్లు కృష్ణ గౌడ్ లింగారెడ్డి, జుబేర్,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం. అంజా గౌడ్, మాజీ కౌన్సిలర్లు మాయ మల్లేశం చంద్రకళ, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి నాయకులు చింతల. నర్సింలు, మోచి. కిషన్,సాదిక్, సాయిలు, శ్రీకాంత్, కండెల. సాయిలు, నగేష్, కిషన్, గట్టేష్, పాపయ్య, కిషన్, ఆంజనేయులు, శ్రీనివాస్ గౌడ్ , ఫాజిల్,ఇస్మాయిల్,సాప. సాయిలు, మేకల సాయిలు, సాప.శ్రీనివాస్, నరేందర్ రెడ్డి, సంజీవరెడ్డి, మోహన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీదే విజయం

- పట్టభద్రులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలి..
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి.
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు




సిద్ధిపేట పవర్ దినపత్రిక: పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని స్వరూప గార్డెన్స్ లో పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించిన పట్టభద్రులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం ఎమ్మెల్యే విజయరమణ రావు ఏర్పాటు చేశారు. పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి బండారి శ్రీకాంత్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.. ఈ నేల 27న జరగనున్న కరీంనగర్ – మెదక్ – ఆదిలాబాద్ – నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అదినేత వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే విజయరమణ రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందిన స్థానికుడని అతనికి పట్టభద్రులంతా మద్దతు ఇచ్చి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని కోరారు. ఇతరులకు ఓటు వేసి తమ ఓటును వృధా చేసుకోవద్దని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో గొప్ప సంక్షేమ పథకాలను అందజేసి రాష్ట్ర ప్రజలందరికీ తోడుగా ఉంటుందని రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలను అమలు పరుస్తూ పేదలకు మేలు చేకూరుస్తుందని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీరియల్ నంబర్ 2 లో గల అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డికి పట్టభద్రులందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అలాగే నరేందర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పట్టభద్రులు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరక్టర్లు, సింగల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, తాజా మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.